
ఎవర్‌ 'గ్రీన్‌' వర్సిటీ

హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్సిటీ జీవ వైవిధ్యానికి ఆనవాలుగా ఉంది. పురివిప్పిన నెమళ్లు ... జింకలు, దుప్పిల విహారం.. కుందేళ్ల దోబూచులాటలు... పక్షుల కిలకిలారావాలు.. అడవి, ముళ్ల పందుల హంగామా.. నెలకొంది. ఇక ఎటుచూసినా పచ్చదనంతో అలరారుతోంది. నేడు నగరం కాంక్రీట్‌ జంగిల్‌గా మారిన నేపథ్యంలో నగర శివారులోని గచ్చిబౌలి హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్సిటీ ఆహ్లాదకరంగా ఉంది. భారీ బండరాళ్లు, వృక్ష సంపద, పండ్లు, పూలు, ఔషధ మొక్కలు, పచ్చిక బయళ్లు, నీటి వనరులు, భారీ వృక్షాలు, పురాతన రాతి సంపద ఈ క్యాంపస్‌ ప్రత్యేకం. నగర శివారులో అతిపెద్ద జీవవైవిధ్య కేంద్రంగా హెచ్‌సీయూ గుర్తింపును సొంతం చేసుకుంది. – రాయదుర్గం


హెచ్‌సీయూ క్యాంపస్‌లో పచ్చదనం

జీవ వైవిధ్యం..హెచ్‌సీయూ సొంతం





- పక్షులు, నెమళ్లు, జింకలు, ఇతర జీవాలకు నెలవు
- 50 ఏళ్లుగా కాపాడుతున్న 'పట్టణ అటవీ ప్రాంతం'
- భవిష్యత్‌ తరాలకు ఇది వరం

- జింకలు, దుప్పిలు, నెమళ్లు, అడవి పందులు, ముళ్ల పందులు, కుందేళ్లు, జింకలు, ఎన్నో రక రకాల పక్షులు, కీటకాలు, పాములు , బల్లులు, ఊసరవెల్లులు, తాబేళ్లు, ప్రధానంగా నక్షత్ర తాబేళ్లు.. ఇలా మొత్తం 200 రకాల జాతులు హెచ్‌సీయూ ప్రాంగణంలో ఉన్నాయి.
- క్యాంపస్‌లోని అటవీ ప్రాంతాన్ని అలాగే కొన సాగిస్తూ పక్షులు, జీవాల కోసం ప్రత్యేకంగా 40 వరకు నీటి భారీ టబ్‌లను ఏర్పాటు చేసి వేస విలో వాటి దప్పిక తీరుస్తున్నారు.
- కొన్ని సందర్భాలలో వీటికి ఆహారాన్ని కూడా అందించే ఏర్పాట్లు చేశారు. ఇలా యూని వర్సిటీ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

చేపట్టిన చర్యలు..

- వర్షాకాలంలో హరితహారం కింద ప్రతిఏటా వేలాది మొక్కలు నాటుతున్నారు
- క్యాంపస్‌లో ప్రత్యేకంగా సుగంధ ద్రవ్యాలు, ఔషధ మొక్కలను పెంచుతూ వస్తున్నారు.
- బర్త్‌డే రోజున మొక్కలు నాటేందుకు బర్త్‌డే పార్కును కూడా నిర్వహిస్తున్నారు.
- అటవీ ప్రాంత పరిరక్షణకు ప్రత్యేక సెక్యూరిటీ సిబ్బందిని నియమించారు
- క్యాంపస్‌లోని పికాక్‌ లేక్‌, గుండ్లకుంట, చిలకల కుంట, గన్నేరు కుంటలను కాపాడుతున్నారు
- అలాగే పలుచోట్ల రెయిన్‌ వాటర్‌ హార్వెస్టింగ్‌ పిట్స్‌ ఏర్పాటు చేశారు
- క్యాంపస్‌లో ఏటా ఎన్‌ఎస్‌ఎస్‌ విభాగం, హార్టిక ల్చర్‌ విభాగం, శానిటరీ విభాగం, విద్యార్థి సంఘాలు హరితహారం కింద, రకరకాల పేర్లతో మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు
- ప్రత్యేకంగా ఈ ఏడాది ఎన్‌ఎస్‌ఎస్‌ విభాగం ఆధ్వర్యంలో 'ఏక్‌ పేడ్‌ మా కే నామ్‌' పేరిట మొక్కలను నాటే కార్యక్ర మాన్ని వీసీ ప్రొఫెసర్‌ బీజేరావు, రిజి స్ట్రార్‌ డాక్టర్‌ దేవేష్‌నిగమ్‌ మొక్కలు నాటారు. భవిష్యత్తులో కూడా కొనసాగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.
- ఎకరం స్థలంలో స్వచ్ఛంద సం స్థతో కలిసి మియా వాకీ పేరిట చిట్టడవిని పెంచుతున్నారు.







జీవ వైవిధ్య పరిరక్షణకు చర్యలు అవసరం



ప్రతి ఏటా అటవీ ప్రాంతంలో డిసెంబర్‌ నుంచి జూన్‌ వరకు జరిగే అగ్ని ప్రమాదాలను అరికట్టాలి.

- క్యాంపస్‌లో ప్రత్యేకంగా మినీ అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి
- మరిన్ని మియా వాకీ ప్రాజెక్టుల ద్వారా చిట్టడవులను పెంచాలి
- వేసవిలో జంతుజాలానికి ఆహారం, నీటి సౌకర్యాన్ని మరింత పెంచేలా చూడాలి
- క్యాంపస్‌ నలుమూలలా వాచ్‌టవర్లను నిర్మించి, ప్రత్యేక సెక్యూరిటీ గార్డులను నియమించాలి.


హెచ్‌సీయూ క్యాంపస్‌లో చెరువు


హెచ్‌సీయూలో జింకల సందడి


ఏక్‌ పేడ్‌ మా కే నామ్‌' పేరిట మొక్క నాటిన వీసీ ప్రొ.బీజేరావు

నిత్యావసర సరుకుల పంపిణీ


సరుకులను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్‌లు రవీందర్‌ రెడ్డి, సత్యనారాయణ

బాలానగర్‌: బాలానగర్‌ డివిజన్‌ రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ సీనియర్‌ సిటిజన్స్‌ కాన్ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. అనంతరం చరబండ రాజు కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌ ఆవుల రవీందర్‌ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన సదస్సు



అవగాహన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: ప్రపంచ కంటి దినోత్సవం సందర్భంగా హైదర్‌నగర్‌ డివిజన్‌ పరిధిలోని పీఎన్‌ఆర్‌ ఎంపైర్‌ బిల్డింగ్‌లోని వాసన్‌ ఐ కేర్‌ హాస్పిటల్‌లో ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్‌ 8 వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా బుధవారం నేత్ర దానంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరై మాట్లాడారు. అన్ని దానాల్లో కన్నా నేత్రదానం గొప్పదన్నారు. కళ్లను మరణ అనంతరం దానం చేయడం వల్ల మరో ఇద్దరికి కంటి చూపు ప్రసాదించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌, రమేష్‌ పటేల్‌, డాక్టర్‌ రవికుమార్‌, డాక్టర్‌ కావ్యారెడ్డి, డాక్టర్‌ మయూరి బత్తుల, వాసన్‌ ఐ కేర్‌ హాస్పిటల్‌ రీజినల్‌ మేనేజర్‌ పి.ప్రసాద్‌, జీఎం నవీన్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌ పాఠశాలలో అగ్ని ప్రమాదం


శ్రీ దర్శన్‌ స్కూల్‌లో వ్యాపిస్తున్న మంటలు

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: ఓల్డ్‌ బోయిన్‌పల్లి డివిజన్‌ అంజయ్యనగర్‌లోని శ్రీ దర్శన్‌ స్కూల్‌లో మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. రాత్రిపూట ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్‌ మీటర్ల నుంచి వచ్చిన మంటలు ఒక్కసారిగా స్కూల్‌ భవనంలోని పై అంతస్తులకు వ్యాపించడంతో స్థానికులు ఫైరింజన్‌ను సమాచారం అందజేశారు. అప్పటికే పొగలు భవనం మొత్తం వ్యాపించడంతో ఫైరింజన్‌ సిబ్బంది అలుముకున్న పొగలోనే లోపలికి వెళ్లి మంటలను ఆర్పి వేశారు. అగ్ని ప్రమాదం జరిగిన అనంతరం అల్వాల్‌ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి


జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్‌లు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- కార్పొరేటర్లతో కలిసి కలెక్టర్‌ గౌతమ్‌కు వినతి

కూకట్‌పల్లి: నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ మేరకు బుధవారం కార్పొరేటర్లతో కలిసి కలెక్టర్‌ గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పేద ప్రజల ఇళ్లకు జారీ చేసిన నోటీసులను ఉప సంహరించుకోవాలని కోరారు. టీఎస్‌ హౌసింగ్‌ బోర్డు నుంచి స్థలం స్వాధీనం చేసుకొని హైస్కూల్‌ కోసం కేటాయించాలన్నారు. అల్లాపూర్‌ సర్వే నెంబర్‌ 18లోని ప్రభుత్వ స్థలాన్ని జిల్లా పరిషత్‌ హైస్కూల్‌ కోసం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు ముద్దం నరసింహ యాదవ్‌, ఆవుల రవీందర్‌ రెడ్డి, పండాల సతీష్‌ గౌడ్‌, సబిహా బేగం, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్‌లు పగుడాల బాబురావు, తూము శ్రావణ్‌కుమార్‌ పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

బాలానగర్‌: బీఆర్‌ఎస్‌ బాలానగర్‌ సీనియర్‌ నాయకుడు ఏర్పుల రాజమల్లయ్య సతీమణి, కుమారుడు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్‌ ఆవుల రవీందర్‌ రెడ్డితో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

వరద సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్‌


వరద నీరు వెళ్లేలా పనులు చేయిస్తున్న కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌ గౌడ్‌ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లమ్మబండ పరిధిలోని గురు గోవింద్‌ సింగ్‌ కాలనీలో వరద నీరు ఇళ్లల్లోకి రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న డివిజన్‌ కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. కాలనీ వెనుక వైపు పొంగుతున్న వరద నీటిని జీహెచ్‌ఎంసీ సిబ్బంది, జేసీబీ యంత్రంతో దారి మళ్లించి ఓపెన్‌ నాలాలోకి వెళ్లే విధంగా చేసి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌. భాస్కర్‌, గుడ్ల శ్రీనివాస్‌, సంగమేష్‌, రాజుగౌడ్‌, ఇంతియాజ్‌, ప్రభాకర్‌, వర్క్స్‌ ఇన్‌స్పెక్టర్‌ రవికుమార్‌, సూపర్‌వైజర్‌ శివ తదితరులు పాల్గొన్నారు.


మూసాపేట గూడ్స్‌ షెడ్‌ రోడ్డులో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

కుంటను తలపిస్తున్న రోడ్డు

మూసాపేట: మూసాపేట గూడ్స్‌ షెడ్‌ రోడ్డులో ఐసీడీ సమీపంలో రోడ్డుపై వర్షం నీరు నిలిచి కుంటను తలపిస్తోంది. చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్డుపై నీరు నిలిచి ఉంటుంది. గుంతలు ఉండటం వల్ల నీరు నిలిచి రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుంది. నిత్యం భారీ వాహనాలు సరుకులను లోడ్‌ చేసుకుని రాకపోకలు సాగిస్తుంటాయి. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే రోడ్డును మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు.

చట్టపరమైన నియంత్రణ ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి

జిల్లా అదనపు కలెక్టర్‌ రాధికాగుప్తా

సాక్షి, సిటీబ్యూరో: ప్రైవేట్‌ హెల్త్‌కేర్‌ నిపుణులు పూర్తి సమాచారంతో చట్టపరమైన నియంత్రణ ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్‌ రాధికా గుప్తా (లోకల్‌ బాడీస్‌) తెలిపారు. బుధవారం నీలిమ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ మెడికల్‌ సైన్సెస్‌లో ప్రైవేట్‌ ఆస్పత్రుల డయాగ్నోస్టిక్‌ సెంటర్‌, మేనేజింగ్‌, మెడికల్‌ డైరెక్టర్లు, గైనకాలజిస్ట్‌, రేడియాలజిస్టులు, పాథాలజిస్టులకు పర్యవేక్షణపై ఓరియంటేషన్‌ నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ టి.రఘునాథ్‌ స్వామి మాట్లాడుతూ... వైద్య ఉద్యోగులకు అందించే శిక్షణ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో విధానాలను ప్రమాణీకరించడానికి, సంరక్షణ నాణ్యతలో ఏకరూపతను నిర్ధారించడానికి ఉపయోగపడాలన్నారు.

25న ప్రత్యేక సదస్సు

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్‌ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ప్రత్యేక సెమినార్‌ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 25వ తేదీన ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటలవరకు ఈ సెమినార్‌ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా 'ఇంటిగ్రేషన్‌ ఆఫ్‌ సైన్స్‌ అండ్‌ స్పిరిచ్యువాలిటీ: ది సోర్స్‌ ఆఫ్‌ ఇన్ఫినిటీ పాసిబిలిటీస్‌' అనే అంశంపై ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.

ఉత్తమ గెజిటెడ్‌ హెచ్‌ఎంగా తాజ్‌బాబు



రాయదుర్గం: రాష్ట్ర స్థాయి ఉత్తమ గెజిటెడ్‌ హెడ్‌మాస్టర్‌ కేటగిరిలో రాయదుర్గంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌.కే.తాజ్‌బాబును ఎంపిక చేశారు. 2015లో హెచ్‌ఎంగా పదోన్నతి పొంది రాయదుర్గంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలకు వచ్చారు. ఈ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చొరవ తీసుకోవడం, మెరుగైన బోధనతో పదవ తరగతి ఫలితాలను 77 శాతం నుంచి 92 శాతానికి పెంచారు. తాజ్‌బాబు పనితీరు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ గెజిటెడ్‌ హెడ్‌ మాస్టర్‌గా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం జెడ్పీహెచ్‌ఎస్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం, ఉన్నతాధికారులను సంప్రదించడం, బోధన విధానంలో మార్పులు తేవడం, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడంతో ఈ గుర్తింపు లభించినట్టుగా భావిస్తున్నాని చెప్పారు.

అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు


చెట్ల కొమ్మల తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ నార్నే శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్‌ డివిజన్‌ పరిధిలో వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలుగకుండా విద్యుత్‌ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపును ఎలక్ట్రికల్‌, అర్బన్‌ బయో డైవర్సిటీ అధికారులతో కలిసి బుధవారం కార్పొరేటర్‌ నార్నే శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్‌ ఉత్సవాలు ప్రారంభం నుంచి ముగిసే వరకు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శోభాయాత్ర జరిగే రూట్లలో విగ్రహాల తరలింపులో ఆటంకం లేకుండా అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హార్టికల్చర్‌ అధికారులు దాసు, ఎలక్ట్రికల్‌ లైన్‌మెన్‌ సురేష్‌, ట్రాఫిక్‌, పోలీస్‌ అధికారులు, నాయకులు కుమారస్వామి, నిరంజన్‌, నిఖిల్‌, హమీద్‌ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందజేత


సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కునందజేస్తున్న జగదీశ్వర్‌ గౌడ్‌

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్‌ డివిజన్‌ రిక్షాపుల్లర్స్‌ కాలనీ బస్తీకి చెందిన ఎస్‌.శరత్‌కు రూ.75 వేల సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు మంజూరైంది. ఆ చెక్కును బుధవారం కాంగ్రెస్‌ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్‌ బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో వివేకానందనగర్‌ డివిజన్‌ అధ్యక్షుడు బాషిపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీకాలనీ: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి ప్రైవేట్‌ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఓవర్‌ డోస్‌ ఇంజెక్షన్‌ వల్లనే మృతి చెందాడని బాధిత కుటుంబీకులు కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లో నివాసం ఉండే అల్లె వెంకటేశ్వర్లు (54) అనారోగ్యంతో మంగళవారం మధ్యాహ్నం అడ్డగుట్టలోని న్యూ లైఫ్‌ ఫిజియోథెరపీ అండ్‌ రిహాబిలేషన్‌ సెంటర్‌లో అడ్మిట్‌ అయ్యాడు. చికిత్స పొందుతూ రాత్రి 11 గంటల సమయంలో మృతి చెందాడు. డాక్టర్లు ఇచ్చిన ఓవర్‌ డోస్‌, డాక్టర్లు, నిర్వాహకుల నిర్లక్ష్యంతో తన తండ్రి మృతి చెందాడని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్లు కూతురు రేవతి కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముంపు బాధితులకు అండగా కాంగ్రెస్‌


ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న బండి రమేష్‌ తదితరులు

మోతీనగర్‌: వరద ముంపు బాధితులకు కాంగ్రెస్‌ అండగా ఉంటుందని కాంగ్రెస్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్‌ అన్నారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండటంతో బుధవారం బ్లిస్‌ హాస్పిటల్‌ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌ నాయకులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బాధితులకు పలు పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్లాపూర్‌ డివిజన్‌ సఫ్దార్‌నగర్‌ ప్రాంతం ముంపునకు గురైందని తెలిపారు. వరద బాధితులకు పార్టీ, ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, విఠల్‌ రెడ్డి, నరసింహ, మస్తాన్‌రెడ్డి, నయిముద్దీన్‌, మొయిజుద్దీన్‌, శివ చౌదరి, బచ్చు మల్లి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందజేత

కూకట్‌పల్లి: ఓల్డ్‌ బోయిన్‌పల్లికి చెందిన తహేజీంకు రూ.60 వేల సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు మంజూరైంది. ఆ చెక్కును కాంగ్రెస్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్‌ చేతుల మీదుగా లబ్ధిదారురాలికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి, శ్రీకాంత్‌ పటేల్‌, శివాచౌదరి, బచ్చు మల్లి, అరుణ్‌, రజిత, సంధ్య, జోజమ్మ పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన అవసరం: కలెక్టర్‌ గౌతమ్‌


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్‌ గౌతమ్‌

సాక్షి, సిటీబ్యూరో: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు బుధవారం కలెక్టరేట్‌లో మట్టి గణేష్‌ విగ్రహాల పోస్టర్లను జిల్లా కలెక్టర్‌ గౌతమ్‌ ఆవిష్కరించారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్‌ పేర్కొన్నారు. మట్టి గణపతి– పర్యావరణ పరిరక్షణపై విద్యాసంస్థల్లో క్విజ్‌ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చేతివృత్తిదారులకు మట్టి విగ్రహాల తయారీపై శిక్షణ ఇవ్వాలన్నారు. చెరువుల్లో మట్టి మేటలను తొలగించటానికి, చెరువుల్లో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి పర్వదినాన భక్తులు నడుం బిగించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్‌ విజయేందర్‌రెడ్డి మట్టి వినాయక విగ్రహాన్ని ఆవిష్కరించారు. మేడ్చల్‌ ఎన్విరాన్మెంటల్‌ ఇంజినీర్‌ రాజేందర్‌, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో తొలగించిన పార్ట్‌టైం టీచర్లను తీసుకోవాలి

సాక్షి, సిటీబ్యూరో: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో తొలగించిన 6000 మంది గురుకుల పార్ట్‌ టైమ్‌ టీచర్లు, 33 సీఓఈ లల్లో పని చేస్తున్న 216 సబ్జెక్ట్‌ అసోసియేట్స్‌ టీచర్లను వెంటనే తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్‌) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర డిమాండ్‌ చేశారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణీ వారిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేయటం దారుణమన్నారు. కాంట్రాక్ట్‌ ఉద్యోగులుగా అప్‌గ్రేడ్‌ చేస్తామని చెప్పి, గురుకుల కార్యదర్శి తొలగింపు నిర్ణయం తీసుకోవటం అప్రజాస్వామికమన్నారు. వీరికి మూడు నెలలుగా జీతాలు కూడా ఇవ్వడం లేదన్నారు. గురుకుల పార్ట్‌ టైమ్‌ టీచర్ల తొలగింపుపై ముఖ్యమంత్రి స్పందించాలని డిమాండ్‌ చేశారు. తొలగించిన టీచర్లను విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.